బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రహమత్‌నగర్ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

హైదర్షాకోట్ గ్రామంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఆర్టీయూ నాయకులు

# జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి

- జగ్జీవన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు
- ఆయన సేవలను కొనియాడి నివాళులర్పించిన నాయకులు

ఫిలింనగర్‌లో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, తదితరులు

జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటరమణ, ఉద్యోగులు

రాజేంద్రనగర్/ఖైరతాబాద్/జూబ్లీహిల్స్ జోన్ బృందం, ఏప్రిల్ 5: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఆరంఘర్ చౌరాస్తాలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి శ్రావణ్ పాల్గొన్నారు.

– హైదర్షాకోట్ గ్రామంలో పీఆర్‌టీయుటీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ విగ్రహానికి నివాళులర్పించారు. పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల మహేందర్‌రెడ్డి, రాష్ట్ర పత్రికా సంపాదకవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, గండిపేట మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు, షాబాద్ మండల అధ్యక్షులు సుదర్శన్, శేరిలింగంపల్లి మండల అధ్యక్షుడు హనుమంతు, మొయినాబాద్ గౌరవ అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దర్శన్‌గౌడ్, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, మాణిక్యం, జంగన్న, పెంటయ్య, రాములు పాల్గొన్నారు.

– దర్గాఖలీజ్‌ఖాన్‌లో జగ్జీవన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కోఆప్షన్ సభ్యులు మాలకీరత్నం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాజు,బీఆర్ఎస్ యుత్ అధ్యక్షులు ఎక్కల్‌దేవ్‌మల్లేశ్‌యాదవ్, సత్తయ్య, రాజు, రామరాజు, ప్రవీణ్‌కుమార్, బైరాజ్, గౌస్, అన్వర్‌బేగ్, ప్రణీత్‌రాజ్, మనోజ్, ఇనాయత్ బెగ్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

– హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి అన్నారు. నారాయణగూడలోని క్యాంప్ కార్యాలయంలో బీజేఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యాక్రమంలో బీఆర్ఎస్ నేతలు జి.రామన్‌గౌడ్, మహేశ్, జక్కి, మల్లేశ్, కొండయ్య, జగదీశ్, అభిషేక్ పాల్గొన్నారు.

– హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి సోమాజిగూడలో నివాళులర్పించారు.

– ఎర్రగడ్డ డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. డివిజన్ నాయకులు యాదగిరి, బాలు, నర్సింగ్ రావు, నర్సింగ్, చంద్రశేఖర్, రాము, రమణ, బాలకృష్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

– యూసుఫ్‌గూడలో కార్పొరేటర్ రాజ్‌కుమార్‌తో పాటు వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో కార్పొరేటర్లు, నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, అధికారులు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు.

– బోరబండ ఎస్ఆర్టీనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పావనం శివశంకర్ ఆధ్వర్యంలో బోరబండ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కృష్ణమోహన్, ఎన్.విజయ్‌కుమార్ నివాళులర్పించారు. ఎస్సీసెల్ అధ్యక్షుడు ధర్మ, యాదన్న, జయ్‌భీమ్ యాదగిరి, హైమద్, వసంత రావు, పద్మక్క, రాజు, తులసిరాం, శంకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

– కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ ప్రశాంత్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. ఓఎస్ఎ డా.నాగహర్షిత, కళాధర్‌బాబు, నిరోషా, మమత, సతోషిని, వెంకట్‌స్వామి, శ్రీరాములు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

– ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన్‌లో శుక్రవారం బాబుజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. రిజిస్ట్రార్ డా.ఎం.వెంకట రమణ ఆధ్వర్యంలో ఉద్యోగులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తమతో పాటు పొరుగు వారిని ఆదరించాలని సూచించారు. సమాజ స్పృహ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు, బోధన బోధనేతర సిబ్బంది. ఆయాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో జగ్జీవన్ జయంతి నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి మల్లేశ్, ప్రవీణ్, రాజేశ్, నరసింహ, శివ, శ్రీను నివాళులర్పించారు.

– నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్‌లో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నేత జన్నయ్యమాదిగ, జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చారి గణేశ్, మాజీ సర్పంచ్ రామేశ్వరం యాదగిరి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు భిక్షపతియాదవ్, సురేశ్ ముదిరాజ్, రామేశ్వరం నరేందర్, కుంభగళ్ల రవికాంత్, ఆనంద్‌రావు, రామేశ్వరం కిరణ్, జనార్దన్, కృష్ణ, సూరి, జోన్నాడ కృష్ణ, రోయ్ గూడెం శేఖర్, ప్రభాకర్, శివులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

– రహ్మత్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఘన నివాళులర్పించారు. వార్డ్ మెంబర్ అరుణ్, రాకేశ్ క్రిస్టోఫర్, నర్సింహారెడ్డి, నజీర్, చోటు, ఫయాజ్, లియాఖత్ పాల్గొన్నారు.

– మణికొండ మున్సిపాలిటీ శివపురికాలనీలో డప్పు అరుణ్, కోడిచెర్ల చిరంజీవిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్‌ముదిరాజ్ హాజరై నివాళులర్పించారు. వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, పురుషోత్తం, నాయకులు వై.నరేశ్, సంఘం కిరణ్‌కుమార్, సాయిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు, రాఘవరెడ్డి, శివ, డప్పు కిరణ్, కోడిచెర్ల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

– ఫిలింనగర్‌లోని మహనీయుల చౌరస్తా వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ రాష్ట్ర నేత షబ్బీర్ అలీ, 18బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు, దళిత నేత కాటూరి రమేశ్ నివాళులర్పించారు. ఫిలింనగర్ కొత్త చెరువు వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే దానం నాగేందర్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి నివాళులర్పించి ఆయన సేవలు కొనియాడారు.


నారాయణగూడలో బీజేఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి


శివపురికాలనీలో జగ్జీవన్‌కు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, తదితరులు


దర్గాఖలీజ్‌ఖాన్‌లో నివాళులర్పిస్తున్న కోఆప్షన్ సభ్యుడు మాలకీరత్నం, తదితరులు


నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కృష్ణ మోహన్, విజయ్‌కుమార్ తదితరులు

## 7న తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 5: ఈనెల 7న తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్టు మండలంలోని పాలమాకుల పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియ శుక్రవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు. దీంతో పాటు 7, 8, 9, 10 సీట్లకు సంబంధించి ఆదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు వారి హాల్‌టికెట్లు తీసుకొని పరీక్ష కేంద్రాలకు గంట ముందుగా వెళ్లాలాని సూచించారు.

## పవర్ లూమ్ పరిశ్రమను కాపాడాలి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 5: సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుంచి కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టి.వెంకట్రాములు అన్నారు. నేత కార్మికులకు బకాయిలను విడుదల చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ నడవకపోవడంతో నేతన్నలకు ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేతన్నల సమస్యలను పరిష్కరించి, అన్ని విధాలుగా ఆదుకుంటామనే హామీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. తర్వాత పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బకాయి ఉన్న రూ.270కోట్లు విడుదల చేసి 50శాతం విద్యుత్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## ఆఫీసుకు వెళ్లొచ్చేసరికి చోరీ

బంజారాహిల్స్, ఏప్రిల్ 5: ఇంటికి తాళం వేసి ఆఫీసుకు వెళ్లివచ్చేసరికి బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని హైలమ్‌కాలనీలో ఉంటున్న నాగేంద్ర సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈ నెల 3న రాత్రి ఇంటికి తాళం వేసి ఆఫీసుకు వెళ్లి, మరుసటిరోజు చ్చాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా రూ.73వేల నగదుతోపాటు 21గ్రాముల బంగారు గొలుసు, 20గ్రాముల బ్రాస్‌లెట్, రెండు ఉంగరాలు కనిపించలేదు. శుక్రవారం బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

## పెద్దషాపూర్-చౌదర్‌గూడ రోడ్డు సర్వే

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 5: పెద్దషాపూర్–చౌదర్‌గూడ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం చేయడానికి భూసమస్య ఉండడంతో శుక్రవారం సర్వే పూర్తి చేసినట్లు శంషాబాద్ మండల సర్వేయర్ శేషుకుమార్ తెలిపారు. మూడేండ్ల క్రితం రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినా రైతులు భూములను ఇవ్వడానికి నిరాకరించడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేయడానికి ఇబ్బందులు రావడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల ఆదేశాలతో రోడ్డుకు అవసరమైన స్థలాన్ని సర్వేచేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో శుక్రవారం మండల సర్వేయర్ శేషుకుమార్ ఆధ్వర్యంలో పెద్దషాపూర్–చౌదర్‌గూడ గ్రామాల మధ్య30 ఫీట్ల వెడల్పుతో సర్వే చేసినట్లు మీడియాకు వివరించారు. కార్యక్రమంలో పెద్దషాపూర్, చౌదర్‌గూడ గ్రామ రైతులు, నాయకులు ఉన్నారు.

## తాజ్ కృష్ణాలో ఆకృతి డిజైనర్ ఎగ్జిబిషన్

బంజారాహిల్స్, ఏప్రిల్ 5 : రంజాన్‌తో పాటు ఉగాది పండుగల సందర్భంగా మహిళల మనసుదోచే లేటెస్ట్ డిజైనర్ వేర్ వస్త్రాలతో బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో ఆకృతి డిజైనర్ ఎగ్జిబిషన్ కొలువుదీరింది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కలంకారీ, బెంగాల్ కాటన్, లినెన్ శారీస్ లేటెస్ట్ డిజైనర్లు ఈ ప్రదర్శనలో ఉంచారు. గురువారం ప్రారంభమైన ఈ ప్రదర్శన ఈనెల 7వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు శశి నహత చౌదరి తెలిపారు.

## నేడు రెడ్డి వధూవరుల పరిచయ వేదిక

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 5: రెడ్డి క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నేడుబషీర్‌బాగ్ ఫతేమైదాన్ క్లబ్‌లో రెడ్డి వధూవరుల పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు ఎన్.శరత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కె.జనార్దన్‌రెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చికాగో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ హరిచందర్‌రెడ్డి, ప్రతినిధి నల్లపు ప్రభాకర్‌రెడ్డి హాజరై పరిచయ వేదిక ప్రారంభిస్తారని తెలిపారు. ఆసక్తి గల వారు సెల్ 92461 76147 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## నేడు క్రైస్తవ వధూవరుల పరిచయ వేదిక

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 5: ఇండియన్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు సికింద్రాబాద్‌లోని అమృతవాణి సెంటర్‌లో క్రైస్తవ వధూవరుల పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు నిర్వహకుడు డాక్టర్ ఎస్.అబ్రహం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రైస్తవ వధూవరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. పూర్తి వివరాల కోసం సెల్ నం.88850 73555లో సంప్రదించాలని సూచించారు.

## ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలి

హిమాయత్‌నగర్: దళిత బహుజనులు ఐక్యమై హక్కులను సాధించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి ఆరుట్ల రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్లలో బహుజనుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందన్నారు. పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటుతో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖైరతాబాద్, ఏప్రిల్ 5: సోమాజిగూడలోని యశోద దవాఖాన వద్ద ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యశోద దవాఖాన వద్ద ఉన్న ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. పోలీసులు పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు తేలింది. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి శరీరంపై నల్లరంగు టీ షర్టు, నేవీ బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. గుర్తుపట్టిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాలసాహిత్యం భవితకు మార్గం: వేదకుమార్ మణికొండ

కథలబడి సంచికను ఆవిష్కరిస్తున్న వేదకుమార్ మణికొండ, తదితరులు

హిమాయత్‌నగర్,ఏప్రిల్5: భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు బాల సాహిత్యం దోహదపడుతుందని బాల చెలిమి పిల్లల వికాస పత్రిక సంపాదకుడు వేదకుమార్ మణికొండ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు చొక్కాపు వెంకటరమణ, డాక్టర్ భూపాల్, కన్నెగంటి అనసూయ, ఓయూ ఆచార్యుడు ఎస్.రఘు అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో కథలబడి సంచిక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నైతిక విలువల స్థాపనకు బాల సాహిత్యమే పరమావధి అని అన్నారు. చక్కటి పర్యావరణ కథలతో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బాల్యాన్ని ప్రతిబింబించే రచనలు కనుమరుగవకుండా పిల్లల హృదయాలను తాకే సాహిత్యాన్ని అందించి మంచి పౌరులుగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్త గరిపల్లి అశోక్, బాల చెలిమి కో– ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్, ప్రతినిధులు నీరజ, డాక్టర్ వీఆర్‌శర్మ, పైడిమరి గిరిజ, శాంతి ప్రబోధ, వేదాంత సూరి, కృష్ణారావు, కృష్ణ మూర్తి, డాక్టర్ ఉప్పల పద్మ, డాక్టర్ మండల స్వామి, జానకీరాం పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

రంగోళి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 5: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జీహెచ్ఎంసీ అధికారులు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ రవి కుమార్ ఆదేశాల మేరకు ఏడు రోజుల రంగోళి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం, వాంబేకాలనీ ప్రాంతాల్లో చెత్త ఓపెన్ పాయింట్లను ఎలిమినేట్ చేసి రంగోళి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాల్లో చెత్త చెదారాలు వేయకూడదని సూచించారు. ప్రతిరోజు ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు చెత్తను అందజేయాలని కోరారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రజలకు మరింత విస్తృతంగా ప్రచారాన్ని, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, కార్మికులు, అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎస్ సమేశ్, సీవో యూఎస్ డి.విజేందర్, ఎస్ఎఫ్ఏలు అశోక్, జాషువ, సంగీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

అత్తాపూర్, ఏప్రిల్ 5: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్లను విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుండడంతో రాకపోకలు సాగించేందుకు వాహనాదారులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని నందిముస్లాయిగూడ రోడ్డు పూర్తిగా కుచుంచుకుపోయింది. ఇరువైపుల రోడ్లపై చిరు వ్యాపారులు తమ బండీలను, పాన్ షాప్‌లను తదితర వాటిని ఏర్పాటు చేయడంతో రహదారులు అన్ని ఇరుకుగా మారిపోతున్నాయి. కనీసం ఒక ఆర్టీసీ బస్సు వస్తే వెళ్లేందుకు సైతం వీలు లేకుండా రోడ్డుపై ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనాదారులు వెల్లడిస్తున్నారు. ఈ రోడ్డును వెడల్పు చేయాలని కోరుతున్నారు.

## వంద శాతం ఓటు నమోదుకు చర్యలు

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో పోస్టల్ బ్యాలెట్లు పంపిణీ చేస్తున్న ఎన్నికల సిబ్బంది

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 5: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 100 శాతం ఓటింగ్ నమోదు చేసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ స్టేషన్లకు రాలేని ఓటర్లకు ఇంటి వద్ద ఓటు వేసే సౌలభ్యాన్ని కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్‌తో పాటు పీపుల్ విత్ డిజేబుల్ (పీడబ్ల్యూడీ) ఓటర్ల ఇంటివద్దకు వెళ్లి ఫారం 12–డి అందజేస్తున్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో వయోవృద్ధులకు, దివ్యాంగులైన ఓటర్లకు ఇంటివద్దే ఓటు వేసేందుకు సంబందిత పత్రాలను అందజేస్తున్నారు. వీరిలో పోలింగ్ బూత్‌కు వచ్చే వారి వివరాలు సేకరిస్తూ పోలింగ్ డే రోజు సదరు ఓటర్లకు వాహనాలు సమకూర్చేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో అర్హులైన ఓటర్లకు ఫారం–డి పంపిణీ కార్యక్రమన్ని యూసీడీ సిబ్బంది ప్రారంభించారు. సీనియర్ సిటిజన్స్‌లో 85 ఏండ్లు పైబడిన ఓటర్లకు, పీపుల్ విత్ డిజేబుల్ విభాగంలో 18 ఏండ్లు పైబడిన ఓటర్లకు సంబందిత ఫారం–డి అందజేస్తున్నారు. పోలింగ్ రోజు బయటకు రాలేని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసేకోవాలని జీహెచ్ఎంసీ అధికారులు కోరారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

దుండిగల్, ఏప్రిల్ 5: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నానని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 7వ డివిజన్‌లోని 191లో శుక్రవారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్ల మధ్యన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పరిశీలించిన ఆయన పారిశుధ్య సిబ్బందిచే శుభ్రం చేయించారు.కార్యక్రమంలో పలువురు అపార్ట్‌మెంట్ వాసులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా వస్త్ర కొనుగోళ్లు

జూబ్లీహిల్స్, ఏప్రిల్, 5: ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎగ్జిబిషన్ మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటుందని నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉగాది పండుగకు సంబంధించి మా వద్ద అన్ని రకాల చీరలతోపాటు మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్, డిజైనర్, కాంతా వర్క్, హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్, లెనిన్, బెంగాల్ కాటన్ చీరలు, లేడీ ఫ్యాన్సీ టాప్స్, డిజైన్ బ్లోజ్ లక్నో బెనారస్ చీరలు, ఖాదీ మెటీరియల్ వన్‌గ్రామ్ గోల్డ్ జ్యూవెలరీ జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర రకాల వస్తువులను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని తెలిపారు.